క్లుప్తంగా

'మన బడి' పనుల పరిశీలన



పాఠశాలను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ

మేళ్లచెరువు: మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో మన ఊరు –మనబడి కార్యక్రమం కింద చేపట్టిన అభివృద్ధి పనులకు శుక్రవారం డీఆర్‌డీఓ సుందరి కిరణ్ కుమార్ పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, ఏపీఓ శైలజ, సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర కుంకుమార్చనలు



సహస్ర కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో సహస్ర కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సహస్ర కుంకుమార్చనలు, సేవాకాలం, అలంకరణ, మంగళశాసనం కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్ చార్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ భద్రతా వారోత్సవాలు



మాట్లాడుతున్న డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి

మేళ్లచెరువు : మండలంలోని మైహోం సిమెంట్ పరిశ్రమలో ఈనెల 4నుంచి నిర్వహిస్తున్న 52వ జాతీయ భద్రతా వారోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. పరిశ్రమలో చేపడుతున్న భద్రత విషయంలో తీసుకుంటున్న చర్యలను అభినందించారు. కార్మికులు భద్రత తీసుకుంటూ ప్రమాదాలు నివారించాలన్నారు. అదేవిధంగా కార్మికులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, సూర్యనారాయణ, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

కోదాడ : మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలో మెప్మా కార్యాలయంలో మైనార్టీ రుణాల లబ్దిదారుల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అర్హులను గుర్తించి రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ రుణాల మంజూరుతో వ్యాపారాలు చేసుకొని ఆర్థికంగా బలపడాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కమిషనర్ మహేశ్వరరెడ్డి, కౌన్సిలర్‌లు పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీలరాజు, ధరవత్ స్వామి, మెప్మా సిబ్బంది ఉన్నారు.

వృద్ధులకు చీరల పంపిణీ



వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలోని వృద్ధాశ్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకూర్తి గాయత్రి జన్మదినం సందర్భంగా శుక్రవారం వృద్ధమహిళలకు క్లబ్ సభ్యులు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గరిణే అరుణ, జిల్లా ఇన్‌చార్జ్ కందిబండ వాసంతి, క్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరేపల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సంధ్య, కోశాధికారులు భాగ్యలక్ష్మి, పాలిశెట్టి అశోక్, సభ్యులు కోటేశ్వర్‌రావు, వాసు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గరిడేపల్లి : భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 50ఏళ్లు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి రూ.5వేల పింఛన్ ఇవ్వాలని అన్నారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎస్‌కె.పెద్ద మస్తాన్, సీపీఐ మండల కార్యదర్శి పాకల వెంకటేశ్వర్లు, సంఘం మండల ఉపాధ్యక్షుడు యడవల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఆనందరావు, నాగయ్య తదితరులు ఉన్నారు.

అక్రమ వెంచర్లపై పట్టింపేదీ..?

- అనుమతి లేకుండానే ప్లాట్ల అమ్మకం, కొనుగోళ్లు
- లక్షల్లో ఆదాయం కోల్పోతున్న గ్రామపంచాయతీ
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు





అనుమతి లేకుండా ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేస్తున్న వెంచర్లు

చిలుకూరు : మండల కేంద్రాల్లో అక్రమ వెంచర్ల జోరు యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న రియల్ వ్యాపారులు అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి విక్రయాలు సాగిస్తున్నారు. చిలుకూరు మండల కేంద్రంలోని కోదాడ-జడ్చర్ల నేషనల్ హైవే ప్రధాన రహదారిపై చిలుకూరు గ్రామపరిధిలో అనుమతి లేకుండా నిబంధనలకు భేఖాతర్ చేస్తూ పుట్టగోడుగుల్లా వెంచర్లు పుట్టుకొస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే వెంచర్లు ఏర్పాటు చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వెంచర్ ఏర్పాటు చేయాలంటే ముందస్తుగా గ్రామపంచాయతీ అనుమతి తీసుకోవాలి ఆతరువాత గ్రామపంచాయతీకి నిబంధనల మేరకు 10శాతం భూమి కేటాయించాలి, అనంతరం జీపీ తీర్మానం ప్రకారం డీటీసీపీ అనుమతి తీసుకొన్న తరువాతనే భూమిని ప్లాటింగ్ చేసి, అమ్మకం కొనుగోళ్లు చేయాలి. ఆ తరువాత కూడా జీపీ అనుమతితోనే నిర్మాణాలు చేపట్టాలి. కాని ఇక్కడ అలాంటివి ఏమి పట్టించుకోకుండా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యాపారులు వ్యవహరిస్తున్నారు.

రోడ్డు వెంట మొత్తం వెంచర్లే..

అనుమతులు లేకుండానే ప్రధాన రహదారి పక్కన మొత్తం వెంచర్లు ఏర్పాట్లు చేస్తున్నారు. బాలాజీనగర్ డౌన్ దగ్గర నుంచి మొదలుకుంటే కవితా కళాశాలకు ఎదురుగా పూర్తిగా నింబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు చేశారు. ఆవెంచర్‌లో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నిబంధనల ప్రకారం రోడ్లు పూర్తి ఏర్పాటు చేయడం లేదు. మరి కొన్ని వెంచర్లలో ఇళ్ల నిర్మాణాలు కూడా జరుగుతున్నాయి. అలాగే ఏకకంగా మండల తహసీల్దార్ కార్యాలయం ఎదురుగానే మరో కొత్త వెంచర్ ఏర్పాటు చేస్తున్నారు. ఇలా సుమారుగా 50ఎకారాలకు పైగా అనుమతి లేకుండా వెంచర్లు ఏర్పాటు చేశారు. మండల కేంద్రానికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న వెంచర్ల యజమానులు 10శాతం భూమి జీపీకి కేటాయించకపోవడంతో రూ.కోట్లు విలువ చేసే భూమి ప్రభుత్వం కోల్పోతుంది. ఇంత నష్టం జరుగుతున్నా స్పందించాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహారిస్తున్నారు. అధికారులు లంచాలు తీసుకుని ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా వెంచర్లు ఏర్పాటు చేసే వారు భూమి యాజమాని వద్ద నుంచి కొనుగోలు చేయడం కొంత డబ్బు కట్టడం ఆ తరువాత రైతు పేరు మీదనే నాలా (వ్యవసాయ భూమి వ్యవసాయేతర భూమిగా) మార్పు చేస్తారు. వెంటనే ఆ భూమిని ప్లాంటింగ్ చేసి రోడ్లు వేసి అమ్మకం చేస్తున్నారు. దీంతో లక్షల రూపాయాల ఆదాయంతో పాటు జీపీకు వచ్చే భూమి కూడా పోతుంది. ఇదిలా ఉంటే వెంచర్లు ఏర్పాటు చేసి చుట్టూ రక్షణగా గోడలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే పక్కనే మరో వెంచర్ ఏర్పాటు చేసిన వారు రెండు వెంచర్లను కలిపేందుకు ఇష్టానుసారంగా మండల పరిషత్, గ్రామపంచాయతీ అధికారులతో కుమ్మక్కై గోడలను ధ్వంసం చేస్తున్నారు. ఈ వివాదం పోలీస్‌స్టేషన్ వరకు చేరింది. ఇంత జరుగుతున్నా పట్టించుకొనే నాథుడు లేడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనుమతి లేని వెంచర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు వార్డుసభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

ఎంపీడీఓ వివరణ..

అక్రమ వెంచర్ల ఏర్పాటుపై ఎంపీడీఓ ఈదయ్యను వివరణ కోరగా.. అనుమతి లేకుండా వెంచర్లు ఏర్పాటు చేయకూడదు. వెంచర్లలో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం అనుమతి పొందిన తర్వాతనే వెంచర్లు ఏర్పాటు చేసుకోవాలి.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



ప్రకృతి వనం పనులను పరిశీలిస్తున్న డీఏఓ

గరిడేపల్లి: మండలంలోని అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఏఓ, మండల స్పెషల్ ఆఫీసర్ రామారావునాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని నర్సరీలు, ప్రకృతి వనాలు, రైతు వేదికను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలనల చేస్తున్నామని తెలిపారు. అనంతరం ×గ్రీవెన్స్‌డే సందర్భంగా గరిడేపల్లి పల్లె ప్రకృతి వనంలోని మొక్కలకు స్థానిక ఎంపీపీ పెండెం సుజాతతో కలిసి నీళ్ల పోశారు. పొనుగోడు గ్రామంలోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ వనజ, తహసీల్దార్ జి.కార్తీక్, ఏఓ ప్రయతమ్‌కుమార్, ఏపీఎం మహేష్, పంచాయతీ కార్యదర్శి భద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు సరిత, రావుల వెంకన్న తదితరులున్నారు.

విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- ఆర్డీఓ కిశోర్‌కుమార్



పాఠశాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ కిశోర్‌కుమార్

నడిగూడెం : విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కోదాడ ఆర్డీఓ కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, బాలుర ఉన్నత పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయం, ఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసిన సంబంధిత సిబ్బందితో మాట్లాడారు. అనంతరం పలు రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. అనంతరం కలెక్టర్ వెంకట్రావు ఆదేశాల మేరకు నడిగూడెంలో ఆకస్మిక తనిఖీలు చేసినట్లు, ప్రధానంగా మండల కేంద్రంలో తాగునీటి సమస్య ఉందని ప్రజలు విన్నవించిడంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం

అనంతగిరి : మండంలోని గోండ్రియాల సహకార సంఘం చైర్మన్ ఉషారాణిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు సహకార సంఘం జిల్లా అధికారి నామ శ్రీధర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని గోండ్రియాల పీఏసీఎస్‌లో ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానానికి చైర్మన్ హాజరైనప్పటికీ ఆమెపై అవిశ్వాసం పెట్టిన 10మంది డైరెక్టర్‌లు హాజ రుకాలేదు. దీంతో చైర్మన్ ఉషారాణిపై డైరెక్టర్‌లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్లు అధికారి ప్రకటించారు. ఆయన వెంట రికార్డు అసిస్టెంట్ ఇందిర, పద్మజ, తదితరులు ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

కోదాడరూరల్ : ఆలయాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని ఎర్రవరంలో నూతనంగా నిర్మిస్తున్న దూళ్ల గుట్ట వైకుంఠ బాల ఉగ్రలక్ష్మీనర్సింహస్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్థానికులు, భక్తుల విరాళాలతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆలయాన్ని నిర్మించుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ ఆలయ నిర్మాణంతో ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహోత్సవంలో దాదాపుగా 10వేల మందికిపైగా భక్తులు పాల్గొనగా వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నలజాల జగన్నాథం, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, సర్పంచ్ వీరేపల్లి వెంకటసుబ్బారావు, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, భాషబోయిన భాస్కర్‌రావు, కోఆప్షన్ సభ్యులు ఉద్దండు, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, వరదరావు, నాగేందర్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, భానుచందర్‌రావు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

యాదనాయకం విగ్రహం ఆవిష్కరణ

నడిగూడెం : మండల పరిధిలోని చాకిరాలలో శుక్రవారం మాజీ సర్పంచ్ దివంగత యాతాకుల యాదనాయకం విగ్రహాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, బీఆర్‌ఎస్ నాయకులు దేవబత్తిని సురేష్‌ప్రసాద్, రమేష్, వెంకటనర్సయ్య, వీరస్వామి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి

మునగాల : మండలంలోని కలకోవలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఈనెల 14న సజావుగా జరిగేందుకు అధికార పార్టీ నాయకులు సహకరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని కలకోవలో నిర్వహించిన పార్టీ మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో మత్స్య సహకార సంఘం ఎన్నికలు ఆపడంతో అధికార పార్టీకి ఏమి లాభం చేకూరుతుందని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రంలో వామపక్ష పార్టీలతో కలసి పనిచేయాలని రాష్ట్ర నాయకత్వం భావిస్తుంటే గ్రామాల్లో మాత్రం బీఆర్‌ఎస్ నాయకులు ఘర్షణలకు, గొడవలకు దారితీస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతూ బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ వారికి ఉపయోగపడే విధంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా ఉపయోగపడుతున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి, ఏక లక్ష్మి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు షేక్ సైదా, స్వరాజ్యం, స్టాలిన్‌రెడ్డి, బి.మంగయ్య, ఎం.గోపయ్య, వెంకటాద్రి, వెంకటకోటమ్మ, బి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



హుజూర్‌నగర్ లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

మునగాల : మండలంలోని కొక్కిరేణిలో బిక్కసాని వీరయ్య కాంతమ్మ, మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గ్రామసర్పంచ్ కామళ్ల బుచ్చమ్మ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ విజయ, పాఠశాల హెచ్‌ఎం వై.లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు టి.అన్నపూర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోతె : మండల పరిధిలోని రావిపహాడ్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బండి పాపిరెడ్డి, ఆర్.ఝాన్సీ, రమేష్, శ్రీధర్, ఎస్‌ఎంసీ చైర్మన్ రేణుక పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని ముసిఒడ్డుసింగారం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రూపావత్ గోపి, ఉపాధ్యాయులు షేక్.యూసుఫ్, ఎస్‌ఎంసీ చైర్మన్ సైదా ఉన్నారు.

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యాదగిరిరెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ నరేందర్‌రాజు, ఉపాధ్యాయులు ఆర్.దామోదర్, ప్రదీప్‌కుమార్, గోవిందు, దుర్గాప్రసాద్, జ్యోతి, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని గోవిందపురంలో గల ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మాభాష, కౌన్సిలర్లు సౌజన్య, ధనమ్మ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో, మండలంలోని దిర్శించర్ల జెడ్పీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొని వివిధ పాత్రలలో వ్యవహరించారు. అనంతరం విజేతలకు మెమెంటోలతో అభినందించారు. కార్యక్రమంలో దిర్శించర్ల జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు, పినాకిన్ పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మధార్, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు కుంటిగొర్ల సైదులు, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, అశోక్‌కుమార్ ఉన్నారు.



మోతె : రావిపహాడ్ ప్రాథమిక పాఠశాలలో..



చిలుకూరు జెడ్పీ పాఠశాలలో..



నేరేడుచర్ల : దిర్శించర్లలో..

సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు కృషిచేయాలి



హుజూర్‌నగర్ : సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న మల్లేశ్వరి తదితరులు



నేరేడుచర్ల : కేవీపీఎస్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : మహిళా చైతన్యం కోసం పాటుపడిన సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు కృషిచేయాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జంగిడి సెంటర్‌లో సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకురాళ్లు ఎస్.లక్ష్మమ్మ, పి.ఉష, ఎం.సైదమ్మ, జాహ్నవి, ఫాతిమా పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో..

పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాలాజీనాయక్, నాయకులు డి.మురళి, పి.విజయ్, నాగేంద్రచారి, గోపి, మట్టయ్య, శ్రీనివాసరావు, రామకృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని కార్యాలయంలో సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయనాయుడు, నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్, నాయకులు గోవిందరావు, దీప, నాగేశ్వరరావు, నాగరాజు ఉన్నారు.

నేరేడుచర్ల : పట్టణంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే 126వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర్‌రావు, నాయకులు కొదమగుండ్ల నగేష్, ధనుంజయనాయుడు, రాపోలు నవీన్, వెంకటేశ్వర్లు, ఏసు, తిరుపతయ్య, శ్రీనివాస్, సతీష్‌రెడ్డి, నాగరాజు, గురుమూర్తి తదితరులున్నారు.

హామీలు నెరవేర్చడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కోదాడరూరల్ : గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రెడ్లకుంట, కూచిపూడి గ్రామాల్లో హాథ్‌సే హాథ్ జోడో అభియాన్ యాత్రను ప్రారంభించి మాట్లాడారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, రూ.లక్ష రుణమాఫీ చేయలేదని, అన్ని గ్రామాల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వలేదని, రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండానే సీఎం కేసీఆర్ ప్రజలను మాయమాటలతో మోసం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, గంగవరపు లక్ష్మణ్‌రావు, కనగాల నాగేశ్వరరావు, గద్దల వెంకటేశ్వర్లు, మాధవరావు, రామారావు, అనవత రామయ్య, పుందర్‌రావు, ముత్యాల వీరయ్య, శెట్టి మోహన్‌రావు, శ్రీనివాసరావు, నాగయ్య, వీరయ్య, జబ్బార్, అల్లాభక్షు తదితరులు ఉన్నారు.

ఎంపీ ఆర్. కృష్ణయ్యకు వినతి



కృష్ణయ్యకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కోదాడరూరల్ : రాష్ట్రంలో 50శాతానికి పైగా జనాభా కలిగిన బీసీలకు కూడా బీసీ బంధు ప్రకటించే విధంగా చూడాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేటకు వచ్చిన రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. బీసీల్లో కూడా అనేక కులాల వారు అత్యంత పేదస్థితిలో ఉన్నారని, వారందరికీ బీసీ బంధు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని వినతిలో పేర్కొన్నారు. ఆయనను కలిసిన వారిలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని వినతి

గరిడేపల్లి : మండలంలోని గానుగబండ గ్రామపంచాయతీ పరిధిలోని కొండాయిగూడెం ఎస్సీ కాలనీవాసులకు శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని శుక్రవారం మండల తహసీల్దార్ జి.కార్తీక్‌కు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామ సర్పంచ్ పంగ వీరస్వామి, ఉపసర్పంచ్ మద్ది భాస్కర్, అత్తి మధు, కందుల వెంకట్‌రెడ్డి, సతీష్‌గౌడ్ తదితరులున్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చిలుకూరు : మండల కేంద్రంలోని 2వ వార్డులో రూ.6లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఎంపీడీఓ ఈదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కొడారు బాబు, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్, గ్రంథాలయం చైర్మన్ అంబాల వెంకటి, పీఆర్ ఏఈ లక్ష్మారెడ్డి, గ్రామ కార్యదర్శి శోభన్ బాబు,సత్యనారాయణ, అనురాధ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

మఠంపల్లి : మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలకు మంజూరైన రూ.70వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకుడు గుండా బ్రహ్మారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్యతో కలిసి పంపిణీ చేశారు. వారి వెంట స్థానిక సర్పంచ్ సుదర్శన్, చలమయ్య, కుర్రి సైదులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తకు సన్మానం

నడిగూడెం : మండల పరిధిలోని బృందావనపురం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త కంభంపాటి రాణి ఇటీవల మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ అంగన్‌వాడీ పురస్కారం అందుకున్నారు. దీంతో గ్రామంలో శుక్రవారం డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రాణిని సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కాసాని కిశోర్, మండల అధ్యక్షుడు జమ్మి యల్లయ్య పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ గుండా వెంకటరమణ బ్రహ్మారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని గుండ్లపల్లిలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ సుదర్శన్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నాగేందర్, హెల్త్‌అసిస్టెంట్ శ్రీనివాసరావు, కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

కవిత దీక్షకు మద్దతు

హుజూర్‌నగర్‌రూరల్ : మహిళా రిజర్వేషన్ బిల్లుపై తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఢిల్లీలో చేపట్టిన దీక్షకు విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ తరుపున మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంస్థ అధ్యక్షురాలు చీకూరి లీలావతి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని గోపాలపురం ఆమె మాట్లాడారు. ఆమె వెంట సంస్థ సభ్యులు, మహిళలు ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి

హుజూర్‌నగర్ : సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి విషయాలకు ఉపయోగించాలని సీఐ రామలింగారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో జరిగిన విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు లోనుకావద్దని, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ ఏడాది ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు బాలసైదులు, రవీందర్, ఎస్‌ఐ వెంకటరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎంపీకి వినతి



ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలను ఇప్పించాలని కోరుతూ శుక్రవారం పేదల సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలోని ఓ కార్యక్రమానికి వెళ్తున్న ఆయనను నేరేడుచర్లలో దీక్ష చేస్తున్న పేదల సంఘం నాయకులు కలిసి విన్నవించారు. అందుకు ఆయన స్పందించి ఇళ్ల స్థలాల విషయంపై కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వాస పల్లయ్య, మౌలాంబి, రంగయ్య, లక్ష్మి, కరుణాకర్, సత్తెమ్మ తదితరులున్నారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శిగా రాము



హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన చింతకాయల రాము ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈమేరకు ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు యరగాని నాగన్న శుక్రవారం రాముకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా రెడ్‌కలర్స్ డే



నడిగూడెం శ్రీసాయి పబ్లిక్‌స్కూల్‌లో రెడ్‌కలర్ దుస్తుల్లో విద్యార్థులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం రెడ్ కలర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు రెడ్‌కలర్ దుస్తుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన మాట్లాడుతూ.. రెడ్‌కలర్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమ్య, దుర్గ, విజయలక్ష్మి, అనిఫా, రజియా, లక్ష్మి, నాగమణి, హరిత, వీరయ్య, ముత్యాలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.